COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : సెప్టెంబర్ 19, 2016.

# ప్రభుత్వ నిర్బంధ చర్యలను ఖండించండి

వంశధార నిర్వాసితులను, నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. శాంతియుతంగా తమ సమస్యల పరిష్కారంకోసం కలెక్టర్ ఆఫీసువద్ద ధర్నా చేసుకునేందుకు వంశధార నిర్వాసితులకు అవకాశం ఇవ్వకపోగా ధర్నా శిబిరాన్ని తొలగించడం దుర్మార్గం.

వంశధార నిర్వాసితుల పునరావాసం పట్టించుకోకుండా ప్రాజెక్టు పనులు చేసుకుపోవడంతో నిర్వాసితులు తీవ్ర ఆందోళనకు గురై ప్రభుత్వ దృష్టికి తమ పునరావాస సమస్యలు తీసుకువెళ్లడానికి శ్రీకాకుళం కలెక్టర్ ఆఫీసు వద్ద 36గంటల ధర్నా చేయ తలపెట్టడం ఏ విధంగానూ చట్ట విరుద్ధమైన కార్యక్రమం కాదు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను పెట్టి ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్బంధ చర్యలను విడనాడి నిర్వాసితుల పునరావాసంకై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి